

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం జనవరి 2026 పేజీలు 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట


# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి

### మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వృధాగా ఉన్నాయని వాటిని లబ్ధిదారులను పంపిణీ చేయాలని కోరారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండస్థలాలు ఇస్తామని ఎన్నికల్లో ప్రకటించిందని రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు దాని ప్రస్తావన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దృశ్య దరఖాస్తులను స్వీకరిస్తున్నారని చెప్పారు. స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పంపిణీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను ఓడించేలా ప్రజలలో చైతన్యవంతులు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. జరగబోయే (మిగతా వార్త 2వ పేజీలో)

# ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంక్రాంతి రైతుల పండుగనని ఆయన తెలిపారు. వానాకాలం పంట కోతలుపూర్తయి ధాన్యం ఇంటికి చేరిన సమయంలో గ్రామీణ సంస్కృతి, వ్యవసాయ సాంప్రదాయాలను అనుసరిస్తూ రైతులు జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని చెప్పారు. భోగ భాగ్యాలతో "భోగి", సకల సంపదలతో "సంక్రాంతి", కన్నుల పండుగగా "కనుమ' 'ను జరుపుకోవాల న్నారు. భోగి మంటలు, గాలి పటాల సందళ్ళతో పాటుగా తెలంగాణ సంప్ర దాయ సకినాల పిండివంటలతో ఈ మూడు రోజులు కోలాహలంగా ఉంటుం దని వివరించారు. తమ కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులతో కలిసి ప్రజలం దరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదకర చైనా మాంజను వాడవద్దని , పంతంగులు ఎగురవేసి సందర్భంలో చాలా జాగ్రత్తగా ఎగురవేయలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# బోగి మంటల్లో అందరి చెడు ఆలోచనలు పోవాలి

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** రైతుల పంటల పండుగ సంక్రాంతి అని పతంగులతో చిన్నారులు, ముగ్గులతో మహిళలు మురిసే పండుగ సంక్రాంతి అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బోగి పండుగ సందర్భంగా పట్టణం లోని 9వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, 30వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గాలి సాయి, 45వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గండూరి క్రుపాకర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బోగి వేడుకలను ప్రారంభించి అందరితో సరదగా గడిపి ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగి మంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలని సిరి సంపదలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలన్నారు. చిన్నారులు (మిగతా వార్త 2వ పేజీలో)




# వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**మునగాల, మేజర్ న్యూస్:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డి రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన విబిజి రాంజీ, విద్యుత్, విత్తన చట్టం, లేబర్ కోడ్ జివో పత్రాలను భోగి పండుగ సందర్భంగా భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించిందన్నారు. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచి పెడుతుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు.



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు తప్పి కొట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డి సైదా, పొన్నం బ్రహ్మం, బూరగోమ్ముల కోటయ్య, కిట్టయ్య, అనిల్, వనజ, పూజ, గంగా, యమున, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆమలూరు సర్పంచ్‌కు సన్మానం



**గుర్రంపోడు, మేజర్ న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమలూరు సర్పంచ్ మేకల రమణ సత్యనారాయణ యాదవ్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి సర్పంచులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమలూరు మాజీ సర్పంచ్ బాల మల్లయ్య,వార్డు సభ్యులు గుండెబోయిన రాములు,బొమ్ము,మల్లేష్,గనిపెల్లి విజయ,ముఖ్య నాయకులు బొమ్ము నరసింహ,అబ్రమోని వాసుదేవ్,బొమ్ము రమేష్,రాస మల్ల శ్రీను,వేముల లక్ష్మయ్య, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గంగమ్మ తల్లికి బోనాలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం భోగి పండగను పురస్కరించుకొని ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ,గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అమ్మ వారికి వెండి కన్నులు, ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు.గడిబజార్,కొత్త బస్టాండ్, పోతాయి గడ్డ, సుందరయ్య కాలనీ, కొండాపురం, మంగలి గడ్డ, జామ చెట్ల బావి, ధర్మాపురం నుండి మహిళలు, పెద్దమ్మ తల్లి భక్తులు ఉదయం నుండే పెద్ద సంఖ్య లో అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మన్నె భీమయ్య,కోమటి మత్స్యగిరి, మొలకల రమేష్, నల్ల నాగయ్య, మన్నె రాములు, కనుకు రాజు,బుంగపట్ల శ్రీహరి, కోమటి జనార్ధన్,మన్నె మల్లయ్య, బొల్లెపల్లి సీతయ్య,బండారు చిరంజీవి,బుంగపట్ల సత్యనారాయణ,చామకూర వెంకన్న,నిమ్మల బిక్షపతి పాల్గొన్నారు.

## ఉద్యోగ సహకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



**అడ్డగూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉద్యోగసహకారసంఘను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎస్ కే అబ్బాస్అలీ ,అధ్యక్షులుగా కంచుగట్ల కృష్ణయ్య ,ప్రధాన కార్యదర్శిగా దామెర్ల వీరయ్య, కోశాధికారిగా బొమ్మగాని భద్రయ్య ,ఉపాధక్షులుగా బండి బిక్షం ,కంచుగట్ల రాధిక, కార్యదర్శులు కేసారపు ఆంజనేయులు, శివకోటి వరప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులు కానుగుల రాము ,కందుకూరి అంజయ్య, కంచుగట్ల వెంకన్న ,పొన్నాల రమేష్, బొమ్మగాని వీరెందర్ ,దామెర్ల వెంకన్న, బండి వినయ్ ,కేసారపు రవి ,బండి నర్సయ్య, బండి నాగరాజు, ఓర్సు సంతోష్ ,కంచుగట్ల శ్రీశైలం, పొన్నాల శేఖర్, బండి విక్రమ్, పొన్నాల భగత్ ,అనంతుల అశోక్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం




**అడ్డగూడూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో యాదాద్రి ఎస్పీ అక్ష్మష్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు టు వీలర్ వెహికల్స్ ఇవ్వకూడదు అన్నారు.వాహనాలకు ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని,ఓవర్ స్పీడ్ వాహనాలు నడపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి వనజసైదులు గౌడ్, ధర్మారం, లక్ష్మీదేవి కాలువ ఆటో యూని యన్ అధ్యక్షుడు కన్నెబోయిన నరసయ్య, పరమేష్, ఉమేష్, శివ, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, సురేష్ , ఆటో డ్రైవర్లు, పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. 2026 పార్టీ సభ్యత్వం సభ్యులు ఈనెల 20 లోపు చెల్లించి సహకరించాలని కోరారు. ఈనెల 19న నల్గొండలో తెలంగాణ రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శన సభకు, ఈ నెల 25న హైదరాబాదులో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాతూరి శశిధర్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు డ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రొండి శ్రీనివాస్, రెవిడాల పరశురాములు, వినోద్ నాయక్ తిరుపతి రామ్మూర్తి గోవర్ధన, ఊర్మిళ, సత్యనారాయణ రావు కోడి రెక్క మల్లయ్య తదితరలు పాల్గొన్నారు.

## బోగి మంటల్లో అందరి చెడు ఆలోచనలు పోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తగిన జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేయాలని, ప్రజలందరికి మరోమారు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ చెడు ఆలోచనలు బోగి మంటల్లో మాడిపోవాలి : రెండేళ్ళుగా రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పాలకుల చెడు ఆలోచనలు బోగి మంటల్లో మాడపోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదన్నారు. ఆ పార్టీ పాలకుల తీరు ప్రజల ఆకాంక్షలకు విరుద్దంగా ఉందన్నారు. రెండేళ్ళ పాలనలో ఆరాచకాలు, అక్రమాలు తప్ప చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ మంత్రుల చెడు ఆలోచనలు కూడా బోగి మంటల్లో కాలిపోవాలని ఈ ఏడాది నుంచైనా మంచి పరిపాలన కొనసాగాలని ఆకాంక్షించారు. ఈఆ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ గ్రంథలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గండూరి పావని క్రుపాకర్, మాజీ మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు బత్తుల ఝాన్సీ రమేష్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మునగాల మేజర్ న్యూస్ :** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి పాల్గొని మాట్లాడుతూ, ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గ్రామీణ మహిళలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ,పండుగలు కేవలంఆచారాలకు పరిమితం కాకుండా ప్రజల ఐక్యతను, సమానత్వాన్ని పెంపొందించే వేదికలుగా మారాలని అన్నారు, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీగా సీపీఐ(ఎం) ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు,ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మద్దతుతో విజయవంతంగా ముగిసింది.సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సంస్కృతిని,ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ఈ కార్యక్రమం ఉద్యోగ సంఘం అధ్యక్షులు అనంతు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి బుర్రి ప్రవీణ్,కోశాధికారి,చిర్ర రాజు, గౌరవ సలహాదారులు, బుగ్గారపు రామ్మూర్తి, బుర్రి శ్రీనివాసరావు,పనస ఆదినారాయణ, గ్రామానికి సంబంధించిన ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు, గ్రామస్తులు 1142 ముగ్గులు మహిళలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదలకు వరం 'గృహజ్యోతి'పథకం దాసరి శ్రీనివాస్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత పథకం ప్రారంభించి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గృహ జ్యోతి లబ్ధి దారులకు వారి పేర్లతో వ్యక్తిగతంగా లేఖలు రాశారు . దీనిలో భాగంగా తూర్పుగూడెం గ్రామంలో గృహ జ్యోతి పథకం లేఖలను లబ్ధిదారులకు టీజీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది,సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్ వార్డ్ మెంబర్ లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలో ఒకటైనగృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి మధ్యతరఅబశ్రీశ్రీగఅబశ్రీశ్రీతి కుటుంబాలకు, పేదలకు ఆర్థిక పరమైన వెసులుబాటు కలిగించిన ప్రజా ప్రభుత్వం.. రాష్ట్ర వ్యాప్తంగా 52,82,498 కుటుంబాలు లబ్ధి పొందుతున్నారు.ఒక్క తూర్పుగూడెం గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా 250 మందికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరిందని తెలిపారు. మహిళ లకు ఉచిత బస్ సౌకర్యం ,500 కే సిలిండర్ , రేషన్ కార్డు,రైతు భరోసా,కళ్యాణ లక్ష్మి,రుణ మాఫీ ముఖ్యమంత్రి సహాయనిది వంటి పథకాలు దేశం లోనే తెలంగాణ అదర్శమని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హజారి శ్రీనివాస్,గుండగాని రమేష్,లింగంపల్లి హన్మంతు,కొమురెల్లి,గుండగాని మహేందర్,శ్రీకాంత్,క్రాంతి కుమార్,సంకినేని రమేష్,గుండ్ల మణికంఠ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో భోగి , సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బుధవారము గ్రామ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య,పాలక వర్గం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు.గెలుపొందిన మహిళలకు ప్రధమ బహుమతి 3016, ద్వితీయ బహుమతి 2516,తృతీయ బహుమతి 2016 , చతుర్థి బహుమతి 1516, పంచమ బహుమతి 1016 లను అందజేశారు. సందర్భంగా సర్పంచ్ లక్ష్మయ్య గ్రామ ప్రజలకు బోగి,సంక్రాంతి,కనుమ పండుగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు చెక్క అశోక్, రాసునూరి సువర్ణ శ్రీనివాస్,రాసునూరి రేణుక లింగస్వామి, కళ్లెం సాయులు ,గ్రామ సెక్రెటరీ యాదగిరి ,అంగన్వాడి టీచర్ బోర్ పద్మ, ఆశా వర్కర్ కడారి కవిత ,వీబీకే రాసునూరి అండాలు, గ్రామ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



**నాగారం, మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని డి కొత్తపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై ముగ్గుల పోటీలో పాల్గొనడం జరిగింది ఈ పోటీలో విజేతలుగా నిలిచినటువంటి అభ్యర్థులకు నగదు తో పాటు,బహుమతులు బహుకరించడం జరిగింది.మొదటి విజేతగా వంగూరి శ్రీలత 3000 రూపాయలు, రెండో విజేతగా కొడారి రజిత 2000 రూపాయలు మూడో విజేతగా పడిశాల మయూరి 1000 రూపాయలు బహుమతులు గెలుచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కొడారి సతీష్ సూర రామకృష్ణ భద్రబోయిన సైదులు ఆవుల కలింగం తంగేళ్లపల్లి సతీష్ గైగుళ్ల నిరంజన్ మరియు యూత్ ఉపాధ్యక్షులు నర్సింగ వాసు కాసం సన్నీ తోడుసు ఆంజనేయులు తంగేళ్లపల్లి మహేందర్ కాసం యాకస్వామి కొడారి మహేష్ బెల్లి విక్రమ్ వంగూరి గణేష్ వంగూరి సతీష్ తోడుసు మహేష్ తదితర యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండె జబ్బు బాధితుడికి రూ.54 వేల ఆర్థిక సాయం



హాలియా, మేజర్ న్యూస్:గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తికి హాలియా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉడుతూరు సందీప్ రెడ్డి రూ.54 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు బుధవారం కొత్తపల్లి గ్రామంలో గుండె జబ్బు బాధితుడు తుమ్మ కోటేష్ కు ఎన్నారై సందీప్ రెడ్డి తరఫున తండ్రి ఉడుతూరు కోటిరెడ్డి రూ.54 వేల రూపాయల చెక్కును అందజేశారు. కోటేష్ గత కొన్ని నెలలుగా గుండె జబ్బు బారినపడి అస్వస్థకు గురయ్యారు. ఎన్ఆర్ఐ సందీప్ రెడ్డి గ్రామంలో బాధితుడు కొటేష్ ను గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలోకలిసిన సమయంలో ఆర్థిక సహాయంతో ఆదుకుంటానని హామీ ఇచ్చారు. నెలరోజుల సమయంలోనే ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందించారు, ఈ సందర్భం గా బాధితుడు కోటేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తనకు గుండె జబ్బు ఆపరేషన్ కోసం దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి, ఉడుతూరు భాస్కర్ రెడ్డి, రామాంజ రెడ్డి, చెన్ను వెంకట్ రెడ్డి గోవిందరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నాగారం,మేజర్ న్యూస్:** నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి లు బుధవారం సి ఎం ఆర్ చెక్కుల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూపాయలు సీరంశెట్టి ప్రభావతి కర్ణయ్య 60000 వి. రమేష్ 24000 సొప్ప లింగమల్లు16000 రూపా యల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న కన్నెబోయిన మహేష్ భాషామల్ల బాబు రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** జనవరి పట్టణంలోని 17వార్డు అంబేద్కర్ నగర్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవ నిర్వహించారు ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేదమంత్రంతో చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గుడి ప్రధాన అర్చకులు చిలకమర్తి శ్రీనివాసా చార్యులు ధర్మపత్ని వకుళ,కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్ బిఅరుణభాయ్ ,ఉప్పల సత్యనారాయణ, గుండా శ్రీధర్ ప్రేమలత , మోహన్ పద్మ , భక్తులు రామకృష్ణ రూప , చంటి జ్యోతి శ్రీను జానకి పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్నారం గ్రామ ప్రజలకు సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి బుధవారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో సిరి సంపదలను, సుఖసంతోషాలను తీసుకురావాలని, ప్రజలందరి జీవితం ఆనందాల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలను కలిగి ఉండేలా భగవంతుడు వరాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులు



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని హైస్కూల్ రోడ్ లో మాజీ ఎంపీటీసీ హేమలత గిరి ముగ్గుల పోటీ ఏర్పాటు చేసిన దానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతరం గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే మహిళలకు పండుగని భావిస్తారని మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిగా సంక్రాంతి పండుగను గుర్తు చేశారు నార్కెట్ పల్లి మండల ప్రజలకు మహిళా మణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపూరి సోమన్నను కలిసిన పల్లెర్ల వెంకన్న



మోత్కూరు, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత్త పల్లెర్ల వెంకన్న ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం తిరుమలగిరి వచ్చిన ఆయనను వెంకన్న కలిసి శాలువ కప్పి సన్మానించి, సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు.

# ఘనంగా భోగి పండుగ వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్‌:** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా బుధవారం నాడు భోగి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుండి పలు వీధుల్లో ప్రజలు భోగి మంటలను కాశారు. మహిళలు ఇళ్ళ ముందు రంగురంగుల రంగవల్లులను అద్ది సంక్రాంతికి స్వాగతం పలికారు. కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు లో భాగంగా భోగి మంటలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కే సి ఏ గౌరవ అధ్యక్షులు ఎంఈఓ ఎండి .సలీం షరీఫ్, అధ్యక్షులు కొత్తపల్లి సురేష్ పాల్గొని మాట్లాడినారు. సంస్కృతి సాంప్రదాయాలకు భోగి మంటలు ప్రతీక, క్రికెట్ అకాడమీ విద్యార్థులకు నూతన ఉత్తేజం కలగాలని, సమాజ హితంగా సత్సంబంధాలతో కేసీఏ జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని అన్నారు. ఉత్సాహంగా , ఉల్లాసంగా తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు వేషధారణ, రంగవల్లిలు, బసవన్న గంగిరెద్దు, హరిదాసు, తెలుగింటి లోగిళ్ళలో ఆడపడుచులు ఉదయం పూట దట్టమైన మంచులో భోగిమంటలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కే సి ఏ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వేమూరి సతీష్ కుమార్ ను అకాడమీ సభ్యులు శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించినారు. కే సి ఏ వ్యవస్థాపక, నిర్వాహకులు ఎస్. కె .సిద్ధిక్ అధ్యక్షత వహించగా, కె సి ఏ బాధ్యులు జబ్బార్, నాయని నాగేశ్వరరావు, సురేషు, కాజామియా, బడుగుల సైదులు, సురేషు, బాలరాజు, సత్యనారాయణ, డాక్టర్లు పార్థసారథి, చైతన్య కుమార్, వినయ్, విజయ్, నరసింహారెడ్డి , వెంకటేష్, రాజేశ్వర్ రెడ్డి, క్రీడాకారులు, అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నరసింహాచారి మృతికి నివాళులు



**తుర్కపల్లి , మేజ న్యూస్:** తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాళ్ల బండి సుగ్రీవ చారి తండ్రి రాళ్ల బండి నరసింహాచారి మరణించడంతో ఆయన పార్థవదేహానికి గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ, గుంటి శ్రీశైలం, జూపల్లి గౌరీనాథ్, జూపల్లి కనకరాజు, జాగిల్లపురం సతీష్ ,దాసరి శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** సూర్య దినపత్రిక ప్రజల బడుగు బలహీన వర్గాల పత్రిక అని చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లోజు. జగన్ అన్నారు. బుధవారం సూర్యా దినపత్రిక 2026 కేలండర్ .ను ఆవిష్కరించారు.. బాధపెల్లి .నిరంజన్ గౌడ్ , నారాయణ , కృష్ణ గౌడ్, గడ్డం. శేఖర్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్‌:** నేరేడుచర్ల: శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భోగ భాగ్యాల భోగి ఉత్సవ సంబరాలు బుధవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. చీకట్లను చీల్చుకుంటూ వచ్చే వెలుగులు అందరి జీవితాలలో ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకుంటూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి భారత్ మాతాకీ జై అంటూ అగ్నిసాక్షిగా సంబరాలు నిర్వహించారు. ఈ భోగి సంబరాలలో ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ న్యాయవాది గూడూరు శ్రీనివాస్ పాల్గొని నాలుగు రోజులు జరుపుకునే భోగి సంక్రాంతి కనుమ ముక్కనుమ పండుగ ప్రాధాన్యతను సాంప్రదాయాలను వివరించారు. ఈ వేడుకలలో గెల్లి శ్రీనివాస రావు, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, మాశెట్టి మోహన్, చామకూరి వీరయ్య గౌడ్,నోముల మల్లేశం, వెంపటి వెంకన్న, బలగం రాము, కంది బండ రవి,నీల శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాస్, గరినే సతీష్, పివిటి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారద మోహన్ రెడ్డి, పమ్మి రాంబాబు, శేఖరా చారి, మల్లికంటి శ్రీను, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు సమ్మక్క- సారలమ్మల జాతర ఏర్పాట్లు ప్రారంభం



**రాజపేట,మేజర్ న్యూస్:** ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలకు సంబంధించి గద్దెల ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను బుధవారం సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య ప్రారంభించారు. జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, చల్లూరు సమ్మక్క సారలమ్మల ఉత్సవాలకు చుట్టుపక్క గ్రామాల,ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని సమ్మక్క సారలమ్మల కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ రూప బాల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరి జగన్మోహన్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్, వార్డు సభ్యులు కొడపాక అక్షిత, నారా నాగరాజు, పల్లెపాటి అనిల్ ,గుంటి లావణ్య ,గ్రామస్తులు సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి, వేణు రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్రె ఉపేందర్, కర్రె రాజకుమార్, వేముల దశరథ ,వెంకట నరసింహారెడ్డి, చిలువేరు రవి, చంద్రహాస్ ,గుంటి మహేష్, వాసుదేవ రెడ్డి, కొడపాక నరసింహులు, శంకర్ ,కరుణాకర్, పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:**యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మాజీ ఎంపీపీ యార్కల సుధాకర్ గౌడ్ అన్నారు.బుధవారం గుర్రాల దండి గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్-(3) క్రికెట్ టోర్నమెంట్ కు, నీలా తండా గ్రామ క్రికెట్ క్రీడాకారులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుబొక్క జైపాల్ రెడ్డి సహకారంతో 15 వేల చొప్పున మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. గ్రామీణ క్రీడలు యువతను మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతోగానో దోహదపడుతున్నాయని. ప్రతి క్రీడాకారుడు తన చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుర్రాల దండి గ్రామ సర్పంచ్ ధరావత్ గోపి నాయక్ టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, మాజీ ఉపసర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి.మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్. కొత్త స్వామి. బిక్షపతి నాయక్ కొత్త లింగం. ధరావత్ బిక్కు,సుమన్. మీసాల అజయ్, కొత్త నేతాజీ,ధరావత్ గణేష్ శీను శివ,శ్రీనివాస్ సతీష్పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం

గరిడేపల్లి, మేజర్ న్యూస్‌:



మండలంలోని గరిడేపల్లి కల్మలచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి రంగనాథుడు కల్యాణం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని మునుగోడు గరిడేపల్లి నందు గోదావరి కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సాంప్రదాయ బద్ధంగా గోదాదేవి కల్యాణోత్సవం శాస్త్రత్వంగా వైభవంగా జరిగింది.ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, ఎదుర్కోలు, భక్తి గీతాలు కల్యాణ ఘట్టాలతో నామస్మరణతో ఆలయాలు ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. కార్యక్రమంలో పూజారులు వినయా చార్యులు, రాజన్ శ్రీనివాసాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులుతరలివచ్చారు.

## ఉచిత కరెంటు మంజూరీ పత్రాల అందజేత



**కోదాడ, మేజర్ న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ఆరో హామీల అమలులో భాగంగా గృహ జ్యోతి లబ్ధి దారులకు ఉచిత కరెంట్ మంజూరీ పత్రాలను బుధవారం లబ్ధి దారులకు జిల్లా గ్రంథలయ అధ్యక్షులు వంగవేటి రామారావు అమలు చేశారు. సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక భారం అయినప్పటికీ మేరకు ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. కార్యక్రమములో పాల్గొన్ననజీర్, తమ్మీ శెట్టి రోశయ్య, తమలపాకుల లక్ష్మీనారాయణ,దేవపంగు బాలకృష్ణ,కోటాబాబు, షకీల్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**రూ.17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**ఇందిరమ్మ ఇంటి పట్టా, ఇల్లు దరఖాస్తు పత్రాలు విడుదల**



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ. 17 కోట్ల వ్యయంతో మిర్యాలగూడ పట్టణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని గాంధీనగర్ లో సీసీ రోడ్డు పనులకు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ప్లాట్లు పొందేందుకు దరఖాస్తూ పత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోవివిధపథకాలఅమలు కు ఇప్పటివరకు 400 కోట్ల రూపాయల నిధులు తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ నిధులతోనే గతంలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మంచి నీటి పైపు లైన్ నిర్మాణం, మంచినీటి ట్యాంకర్ల ఏర్పాటు, పార్కుల సుందరికరణ, ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, టాకా రోడ్డు విస్తీర్ణ,సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించుకొని కొనసాగించడం జరుగుతుందన్నారు.పట్టణంలో అనేక ఏళ్లుగా నివాసం ఉంటూసొంత ఇల్లులేక బాధ పడుతున్న నిరుపేద కుటుంబాల సొంత ఇంటికలను నెరవేర్చందుకు.. మిర్యాలగూడ పట్టణంలో ప్రత్యేకంగా సొంత స్థలం కలిగి ఉన్న అరువైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, ఇంటిస్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా అవసరమైన మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు జనవరి 16 వరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తహాశీల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇంటి స్థలం, ఇల్లు అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డుల ఇంచార్జులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ముగ్గుల పోటీలు..



**రాజపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని నర్సాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సర్పంచ్ ఎమ్మా శిరీష నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు,యువతులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ శిరీష నాగరాజు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు: సర్పంచ్



**నూతనకల్,మేజర్ న్యూస్ః** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ బుధవారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో సిరి సంపదలను,సుఖసంతోషాలను తీసుకు రావాలని, ప్రజలందరి జీవితం ఆనందాల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలను కలిగి ఉండేలా భగవంతుడు వరాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా గ్రామ యువ సర్పంచ్ కోడూరు సాయికుమార్ గౌడ్ యువత క్రీడలలో ముందుండాలని ప్రోత్సహిస్తున్నాడు, అదే సందర్భంలో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రామంలో క్రీడలలో చురుగ్గా పాల్గొనాలని చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆదర్శప్రాయంగా యువత చైతన్య కలిగి ఉండాలని ఈ సందర్భంగా అన్నారు అనంతరం రిబ్బన్ కట్ చేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేష్ యాదవ్, ఉప సర్పంచ్, బైకాని ఉమామహేష్ యాదవ్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన డిఎస్పి



**చిట్యాల, మేజర్ న్యూస్ః**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, నార్కట్పల్లి సిఐ కె నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, వార్డ్ మెంబర్ నాతి కిరణ్ , డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ మాజీ ఎం పి టీ సి లు అరూరి శ్రీను, నేలికంటి నర్సింహా, నాయకులు నాతి వెంకటరమయ్య దేశబోయిన లింగస్వామి,సూరకంటి మోహన్ రెడ్డి, దేశబోయిన నర్సింహా, బొంతల సాయి ప్రసాద్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను,గోలి సాయికిరణ్, కునూరు గణేష్ , శ్రీశాంత్,అరూరి పవన్ , అరూరి నర్సింహా, పాల్గొన్నారు.

## సిరిపురంలో గోదాదేవి కల్యాణం



**రామన్నపేట,మేజర్ న్యూస్ :** మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ రాముల వారి ఆలయంలో ధనుర్మాసం భోగి సందర్భంగా బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారికి గోషిక సంధ్య సత్యనారాయణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. గోదాదేవి అమ్మవారిని వందలాది మంది భక్తులు మేళతాళ మంగళవాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్చారణలతో కల్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముదుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన, కట్ట భానుశ్రీ, గాదె యాదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బసవయ్యకు ప్రత్యేక పూజలు



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** భోగి పండుగను పురస్కరించుకుని సంప్రదాయంగా ఇంటింటా తిరిగే బసవయ్య నేడు నార్కట్ పల్లి పట్టణంలో సందడి చేసింది. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చిరుమర్తి లింగయ్య సొంత నివాసానికి బసవయ్య వచ్చి ప్రత్యేక పూజలు, ఆతిథ్యం, స్వీకరించింది.తెలుగు సంస్కృతి, అనంతరం చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సంప్రదా యాలను ప్రతిబింబించే భోగి పండుగ సందర్భంగా బసవయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి,రైతాంగ సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్ధనలు చేశారు. పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడే వేదికలని, ఇటువంటి ఆచారాలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## ఎర్రవరం లక్ష్మీ నరసింహ స్వామిని సందర్శించిన రాజమండ్రి న్యాయమూర్తి



**కోదాడ, మేజర్ న్యూస్ః** మండల పరిధి ఎర్రవరం దూలగుట్ట పై వేంచేసియున్న బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామివారిని బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని రాజమండ్రి కి చెందిన సీనియర్ సివిల్ జడ్జ్ కర్రి ప్రకాష్ సత్యప్రియ దంపతులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారుఆలయ నిత్య అన్నదానానికి 25 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్రి నిఖిల, శ్రీ ఉదయ పద్మిని, ఆలయ కోర్ కమిటీ సభ్యులు భాషబోయిన భాస్కర్ రావు,కమిటీ సభ్యులు,సిబ్బందిపాల్గొన్నారు.

## జంగిలి వెంకమ్మ మృతికి ఘన నివాళి

**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్ :**

నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన జంగిలి వెంకమ్మ అనారోగ్య సమస్యతో మృతి చెందగా, వారి పార్థివదేహానికి చెరువు గట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మృతురాలి కుటుంబ సభ్యులను పరావర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి దేవుడు ధైర్యం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యానాల శ్రీనివాస్ రెడ్డి.బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డిబొబ్బిలి వెంకన్న. దాసోజు కోటి. గబ్బర్ సింగ్. కడగంచి శంకర్.చీర రమేష్. మిర్యాల రమేష్. కొమ్ము అశోక్. చీర శంకర్. బద్దుల శంకర్. దయ్యాల స్వామి. సైదులు. శ్రీకాంత్. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంను కొనసాగించాలి

**చిట్యాల, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం( యన్ ఆర్ ఆ జీ యస్) ను కొనసాగించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తి దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు బోగి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బోగి మంటల్లో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుక వచ్చిన విబి జి రామ్ జీ, నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ ల చట్టం బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల మోడీ పాలనలో రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురైనాయని ఆవేదన వ్యక్తం చేశారు .పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం మోడీ సర్కారు విధానం అని అన్నారు. ఈ నెల 19 న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేయనునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,ఐద్వా రాష్ట్ర కమిటీ



సభ్యురాలు జిట్ట సరోజ, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య,జిట్ట స్వామి , మేడి సుగుణమ్మ,సిఐటియు నాయకులు ఏళ్ల మారయ్య, గోధుమగడ్డ మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి,జిట్ట సురేష్, దినేష్, అంజయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

# కంఠమా మహేశ్వరుడి ఆలయాన్ని శుభ్రం చేయించిన బెస్ట్ ఫ్రెండ్స్ యూత్..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శతాబ్దాలుగా ఆత్మ విశ్వాసంగా నిలిచిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమా మహేశ్వరునీ పండుగకు 13 ఏళ్లు విరామం ఏర్పడింది. గ్రామస్తుల హృదయాలను కలచివేసిన బాధాకర వాస్తవం ఇది. కష్టాల్లో ఉన్నవారికి కనికరం చూపి, మొక్కుకున్న వారికి మోక్షం ప్రసాదిస్తూ గౌడ కులస్తులందరినీ ఏకతాటిపై నిలిపే ఆ కంఠమా మహేశ్వరుని పండుగ జరగకపోవడం గ్రామ సంస్కృతికి సాంప్రదాయాలకు తీరని లోటుగా మారింది. ఇంతకాలం ఆలయ ప్రాంగణం నిర్లక్ష్యానికి గురై, పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపించే స్థితికి చేరుకుంది. ఈ దుస్థితిని చూసి 'బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ణ యువ బృందం ముందుకొచ్చి, ఎలాగైనా కంఠమా మహేశ్వరుడి పండుగను తిరిగి వెలుగులోకి తీసుకురావాలని సంకల్పించింది. బుధవారం రోజున దేవాలయ ప్రాంగణంలో జేసీబీ సహాయంతో శుభ్రపరిచే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఏళ్ల తరబడి పెరిగిన మొక్కలను తొలగించి, ఆలయ పరిసరాలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చారు. కంఠమా మహేశ్వరుడి కృపతో చిల్పకుంట్ల గ్రామంలో త్వరలోనే మళ్లీ పండుగ జరిగి గ్రామం కళకళలాడాలని, గౌండ్ల ఐక్యత మరింత బలపడాలని గ్రామస్తులు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు. కార్య క్రమంలో బెస్ట్ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తొట్లసుధాకర్,తొట్ల దయాకర్, నామాల చైతన్య, నామాల శ్రీధర్,నామాల శ్రీకాంత్, బిక్కి పరమేష్, బిక్కి రమేష్ (టీచర్), పులుసు మల్లేష్, పులుసు సుధాకర్, పులుసు మహేష్, బిక్కి రమేష్, బిక్కి వెంకన్న,కారిపోతుల వెంకటనారాయణ,తొట్లఉప్పలయ్య (జర్నలిస్ట్),తొట్ల అనిల్, చిల్పకుంట్ల గౌడ సంఘం కార్యదర్శి బిక్కి రవి, బిక్కి ప్రవీణ్, బిక్కి మల్లేష్, గుండ గాని రమేష్, పులుసు లింగ మల్లయ్య, నామాల సత్తయ్య, పులుసు మహేష్ (చింటూ) జలగం గోపాల్, బోలగాని ఉప్పలయ్య,లింగయ్య, పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



**మునగాల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బి.ఆర్.ఎస్. పార్టీ కలకోవ గ్రామశాఖఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోరీలను టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మునగాల సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మహిళా గ్రామ శాఖసభ్యులు కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు, పోటీలలో 480మంది మహిళలు పోటీలలో పాల్గొన్నారు. వీరులో గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్ బహుమతులు అందచేసినారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లంకొండ చిన్న వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీనాయకులు. మామిడి సైదమ్మ, తొండ శైలజ,తొండల పద్మ,కాసాని మల్లయ్య సుంకర శ్రీను, పత్తిపాక లక్ష్మీనారాయణ,తొండల లింగయ్య, పనస వీరయ్య, పాతకోట్ల వెంకటేశ్వర్లు, మునగలేటి వీరబాబు, మునగలేటి నాగయ్య, గుండు నాగరాజు, మొక్క బోస్, తొండల నరేష్, పనస శ్రీను, పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కల్యాణ మహొత్సవం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో చైర్మన్ టంటం లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం గోదాదేవి కల్యాణో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి,జడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,వార్డు సబ్యులు అకుల రాజ్యలక్ష్మి రవిందర్,కాసుల వరలక్ష్మి మహెష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,రొడ్డ యమున,మంగ ఆశోక్ ,కట్ట వినోద్ ,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బర్రి సుదర్శన్, నాయకులు బొర్ర లింగా రెడ్డి ,రాగీర్ శ్యామ్,నరసింహ,వెంకటేష్ ,దేవాలయం డైరెక్టర్ కాసుల వెంకటేశ్ ,బింగి అచ్చయ్య , మాజి వార్డు సబ్యులు టం టం రాఘవేందర్,సామల వేణు,బెండ ప్రవీణ్,నరేష్ ,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకంత్,ఓవల్దస్ మహెష్ ,కాసుల సాయి ,పంజాల వేణు ,పంజాల సదానంద్ గౌడ్ , గొలనుకొండ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు .

# జర్నలిస్టుల వరుస అరెస్టులను ఖండిస్తున్నాం

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** అర్ధరాత్రి పండుగ రోజున జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్ళి అరెస్టులు చేయడం సరికాదని నామ పురం మాజీ ఎంపిటిసి ఓరిపక్కసరిత నాగేష్ అన్నారు. ప్రొసీజర్ అనుసరించకుండా నోటీసులు ఇవ్వకుండా ఎలా



అరెస్టులు చేస్తారు. జర్నలిస్టు లు ఏం క్రిమినల్స్ కాదు టెర్రరిస్టులు కాదు? వారిపట్ల ఎందుకు అంత కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ డిమాండ్ చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా సంస్కృతి మరింత విస్తరించాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా సంస్కృతి మరింత విస్తరించాలనీ చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని చల్మెడ గ్రామంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ప్రతిభను చాటాలని కోరారు. ఇలాంటి పోటీలు గ్రామంలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొం దిస్తాయని తెలిపారు. అనంతరం గృహ జ్యోతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత విద్యుత్ పంపిణీ పత్రాలు మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట దశరథ, శ్రీపతి గాలయ్య, గుండెబోయిన పరమేష్, కొంక గణేష్ ,గుండ బోయిన యాదయ్య, పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సూర్య దినపత్రిక సంవత్సర క్యాలెండర్ ను సిఐఎస్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా దినపత్రిక నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తలు రాస్తూ ప్రజ సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రజాదారణ పొందుతుందని పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసేంతవరకు విలువలతో కూడుకుంటుందని, అలా పనిచేసిన పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఎస్ఐ సురేందర్, జందార్ కమలాకర్, సూర్య మండల రిపోర్టర్ తెలుసూరి మల్లేశం, పోలీస్ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు



బీబీనగర్,మేజర్,న్యూస్: మండలంలోనిమగ్ధుంపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు 3016,రెండవ విజేత 2016,మూడవ విజేత 1016, నాలుగవ విజేత 516 రూపాయలు అదేవిధంగా పాల్గొన్న ప్రతి మహిళకు సర్పంచ్ శివ నరేష్ గౌడ్ సొంత నిధుల ద్వారా బహుమతులు అందజేశారు.

# జర్నలిస్టులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**17వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలి**

**23, 24 తేదీల్లో హైదరాబాదులో శిక్షణ**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపు**



**చిట్యాల, మేజర్ న్యూస్:** ఈనెల 23,24వ తేదీల్లో హైదరాబాదులోని నాంపల్లి లో ఉన్న మీడియా అకాడమీ ఆడిటోరియంలో జరగనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులను జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని టి యు డబ్ల్యూజె ( ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. శిక్షణ తరగతులను దృష్టిలో ఉంచుకొని బుధవారం నాడు జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించిన అనంతరం చిట్యాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మీడియా అకాడమీ, టీయూడబ్ల్యూజే(ఐజేయు ) ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు సంబంధించి ఆసక్తి ఉన్న జర్నలిస్టులు ఈనెల 17వ తేదీలోగా టి యు డబ్ల్యూ జె జిల్లా కమిటీకి తమ పేర్లను అందజేయాలని తెలిపారు. జర్నలిజంలో వృత్తిపరంగా ఎంతో నైపుణ్యం కోసం అందజేస్తున్న ఈ శిక్షణ జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తూనే, వృత్తిపరంగా మెలకువలు నేర్పించడం కోసం శిక్షణ తరగతులు ఏర్పాటుచేసిన మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ తో పాటు ఇంటి స్థలం, ఇల్లు, హెల్త్ కార్డులు అందించడం కోసం టియు డబ్ల్యూజే జిల్లా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు పులిమామిడి మహేందర్ రెడ్డి, దోటి శ్రీనివాస్,యే ళ్ల బయన్న, మెండె వెంకన్న, పోకల కరుణాకర్, చెరుపల్లి శ్రీనివాస్, మిరియాల ప్రకాష్, అమ రోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ ఊరే. లక్ష్మణ్ శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణోత్సవం ఘనంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని. వెంకటయ్య హేమలత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. పూజారి శ్రీకాంత్ శర్మ, మహిళలు ,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ,వర్తక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## భోగి మంటలు కొత్త ఆశలు కొత్త ఆరంభాలకు ప్రతీక



**మునుగోడు,మేజర్ న్యూస్:** భోగి మంటలు పాత కష్టాలను దహనం చేసి, కొత్త ఆశలు,కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తాయని ఇప్పర్తి మాజీ ఉప సర్పంచ్ బోడిగే అశోక్ గౌడ్ అన్నారు.బుదవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో భోగి పండుగ సందర్భంగా శివాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో భోగి మంటలు ఏర్పాటు చేసి, సంప్రదాయబద్ధంగా భోగి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి, ఆచారాలు ప్రతిబింబించేలా బోగి మంటలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల సైదులు, భాతరాజు వెంకన్న, ఆవుల వాసు, బొమ్మకంటి వంశీ, భాతరాజు రాము, కార్తిక్, అంతటి మణి, ఆవుల మాధవ్, అంతటి హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో ముందుండాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:**యువత క్రీడల్లో ముందుండాలనీ కాంగ్రెస్ పార్టీ మునుగోడు మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అన్నారు. బుదవారం కిష్టాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కీర్తిశేషులు చెనగోని కాటంరాజు గౌడ్ మరియు కీర్తిశేషులు వడ్డేపల్లి సుధాకర్ జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన శ్రీ వినాయక యూత్‌కు తన వంతుగా రూ.5,000/- విరాళాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అశోక్, చెన్నగోని సైదులు, ఉమ్మెంతల సాగర్, మారగోని చంద్రరాం, ఉమ్మెంతల కృష్ణ, బిగి రాజు, ఉమ్మెంతల సాయికిరణ్, ఆరూరి కృష్ణ, ఆకుల శంకర్, బొంగు లింగస్వామి, మహేపాల్ రెడ్డీ పాల్గొన్నారు.

## బీసీ కమిటీ హాల్‌ను పంచాయతీ కార్యాలయంగా మార్చొద్దు



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని బీసీ కమిటీ హాల్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంగా మార్చే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని గ్రామ బీసీ సంఘాల నాయకులు బుధవారం సర్పంచ్ గ్యార కవిత సంపత్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ కమిటీ హాల్ బీసీ సామాజిక వర్గాల సమావేశాలకు,విద్యార్థుల చదువులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా బీసీల సామాజిక భవనాన్ని స్వాధీనం చేసుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం వల్ల వెనుకబడిన వర్గాల ప్రజలు తమ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే వేదిక కోల్పోతారని,ఇది బీసీల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.ఒకవేళ బలవంతంగా భవనాన్ని మార్చే ప్రయత్నం చేస్తే గ్రామస్థులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఉదరి రాములు, మాజీ వార్డ్ మెంబర్ చింతకింది మల్లేష్, మైల శ్రీశైలం,లక్ష్మయ్య,పుట్ట పవన్, గంగాధరి సుధీర్ కుమార్,బొడ్డు సత్తయ్య,బండి శ్రీనివాస్, బొడ్డు మహేందర్ ,బొప్పాపురం వెంకటేష్,మైల ఆంజనేయులు,పిల్లిట్ల శేషాద్రి, పుట్ట సురేష్, భయ్యా వెంకటేష్,మైల నాగరాజ్,ఆలేటి సాగర్,మైల సంపత్,యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవత్ బిక్కు నాయక్‌కు నివాళులు



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండలంలోని పై మూల వాగు తండాకు చెందిన మూడావత్ బిక్కు నాయక్ మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి స్వగృహంలో మూడావత్ బిక్కు నాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. నేరడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన పోషమోని వెంకటయ్య, వేముల కృష్ణయ్య,ఎల్లమ్మ లు గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని,వారి స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య యాదవ్, సర్పంచ్ పులికంటి సుధాకర్,ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్యా నాయక్, శంకరయ్య,శ్రీనయ్య, చెన్నకేశవులు,వెంకటయ్య శేఖర్, శివ ,సైదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



బీబీనగర్,మేజర్,న్యూస్: యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మాజీ ఎంపీపీ యార్కల సుధాకర్ గౌడ్ అన్నారు.బుధవారం గుర్రాల దండి గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్-(3) క్రికెట్ టోర్నమెంట్ కు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుబొక్క జైపాల్ రెడ్డి సహకారంతో 15000 వేల రూపాయలు మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత.తల్లిదండ్రులతో పాటు యువకులపై కూడా ఉందని అన్నారు. గ్రామీణ క్రీడలు యువతను మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతోగానో దోహదపడుతున్నాయని. కార్యక్రమంలో గుర్రాల దండి గ్రామ సర్పంచ్ ధరావత్ గోపి నాయక్ టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, మాజీ ఉపసర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి.మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్. కొత్త స్వామి. బిక్షపతి నాయక్ కొత్త లింగం. ధరావత్ బిక్కుసుమన్. మీసాల అజయ్, కొత్త నేతాజీ,ధరావత్ గణేష్ శీను శివ,శ్రీనివాస్ సతీష్.గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** సామాజిక సమైక్యతకు, జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, దక్షిణాయణాన్ని ముగించుకొని ఉత్తరాయణంలోకి సూర్యుడు ప్రవేశిస్తూ, కాలంలో తీసుకువచ్చే మార్పులకు అనుగుణంగా మన జీవితాలలో పాత ఆలోచనలు తుడిచేసి కొంగోత్త ఆలోచనలతో ముందుకు వెళ్తు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి,సంక్రాంతి, కనుమ పండుగలు రైతుల పండుగలుగా, మన సంప్రదాయాలు --సంస్కృతిని ప్రతిబింబించేవేడుకలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. భోగి మంటలతో పాత కష్టాలు దూరమై, సంక్రాంతితో కొత్త ఆశలు చిగురించి, కనుమతో పశుసంపద అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రైతుల పంటలు పండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, నియోజకవర్గం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రజలందరూ ఐక్యతతో, ఆనందంగా ఈ పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# పుట్టి పెరిగిన గ్రామ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** పుట్టిపెరిగిన గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధికి ఉద్యోగస్తులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవాత్ శంకర్ నాయక్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు అన్నారు.మిర్యాల గూడ మండలం సీత్యాతండా గ్రామపంచాయతీ సర్పంచ్ రవినాయక్ ఆధ్వర్యంలో వివిధ హోదాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందిస్తున్న గ్రామానికిచెందినఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవాత్ శంకర్ నాయక్ , ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు మాట్లాడుతూ గ్రామానికి చెందినఉద్యోగులు ప్రభుత్వంతో పాటు తాము పుట్టు పెరిగిన సొంత గ్రామాలలో ఉన్న పేదప్రజల కష్టసుఖాలలోపాలు పంచుకొని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అండదండగా ఉండాలన్నారు. గ్రామంలో జరిగే ప్రతిపనిలో ఉద్యోగుల పాత్ర మెండుగా ఉండెలా కృషి చేయాలని ఆకాంక్షించారు.బంజార బాషలో ఎంతో ఆత్మీయంగా పిలుచుకునే వావి వరుసలు రానున్నతరానికితెలిజేయాలని పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్న నేటితరం గ్రామాలలో ఉండే బంధు వర్గాలకు దూరం పెడుతున్నారని ,ఆదిభవిష్యత్తరానికిచాలాప్రమాదమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్ ,వార్డుసభ్యులు గ్రామానికిచెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతికి ముగ్గులు ప్రతిరూపం

## - సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** ముగ్గులు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలని మసీదుగూడెం గ్రామ సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి తెలిపారు. మండల పరిధి మసీదుగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు బుధవారం నిర్వహించారు.ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగుల వల్లులతో ప్రాంగణమంతా ఆకట్టుకున్నారు. పోటీలలో గెలుపొందిన చెక్క శివాని బక్క హారిక బక్క అనుష పల్స మహేశ్వరికి బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సహక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముగ్గులు ఇంటిముందు వేసి అలంకరణ కాదని మన సంస్కృతికి అద్దం పట్టే ఒక అద్భుతమైన కళాఖండమని తెలిపారు.పోటీ అంటే ఒకరు గెలవడం మరొకరు ఓడిపోవడం కాదని మన మధ్య ఉన్న ఐకమత్యాన్ని చాటడమేనని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్సం జయమ్మ, కాటేపల్లి శ్రీను, గూడూరు భారతమ్మ,పిసాటి నరేందర్ రెడ్డి,సూరి అనిత,చెక్క సాయి, సూరి భూపాల్ రెడ్డి,కాటేపల్లి నవీన్,వాకిటి శివారెడ్డి, తీగల నాగిరెడ్డి, రామిడి జంగారెడ్డి, పల్సం జంగయ్య, కాటేపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు..




**నూతనకల్,మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు అని శ్రీ గణేష్ యూత్ సభ్యులు అన్నారు.బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు,క్రీడా పోటీలు నిర్వహించారు.మండల కేంద్రంలోని చింతకింది బజారులో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి సాగర్,యాదగిరి,పొన్నం శ్రీను, వీరమల్ల వెంకన్న,శ్రీను,నెల్లుట్ల మహేష్,బత్తిని మురళి,ఇరుగు మధు,బండపల్లి చంద్రు,భయ్య గణేష్,తాళ్లపెల్లి వెంకన్న, బండపల్లి జలంధర్ పాల్గొన్నారు.

# తలసేమియా బాధిత పిల్లలకు రక్తదానం



**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి పండుగల సందర్భంగాజనవరి14 బుధవారం పాత నేరేడుచర్ల యూత్ తరపున నిర్వహించిన నాలుగవ రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొన్న 42 మంది రక్తదాతలు, తమ రక్తాన్ని తలసేమియా బాధిత పిల్లలకు ఇచ్చి సమాజం పట్ల తమకున్న బాధ్యతను మంచి మనసుతో నిర్వర్తించారని క్యాంప్ ఆర్గనైజర్ దేవి రెడ్డి నాగిరెడ్డి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమయం లో న్యాయవాది గూడూరు శ్రీనివాస్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కొణతం నాగిరెడ్డి, యారవ సురేష్, సపావత్ రాము, కాల్వ సైదులు, మాశెట్టి మోహన్ రావు, క్యాంపు ఆర్గనైజింగ్ టీం ఎడవల్లి సైదిరెడ్డి , కుసుమ సాకేత్ రెడ్డి, ఎం. అనిల్, దారోజు భరత్, చిలకరాజు రాము, డీకొండ కార్తీక్, పొలిశెట్టి గోపి, కొణతం కిరణ్ రెడ్డి, ఆవుల సందీప్ పాల్గొనగా ఎడవల్లి రాకేష్ రెడ్డి, వెన్నం సురేష్, ఆవులగోపి ఉండగా , క్యాంపు ని సందర్శించిన వారిలో నూకల సందీప్ రెడ్డి, తాళ్ళ నరేందర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారద మోహన్ రెడ్డి,చింత కుంట్ల రాజేష్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, ఎడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి రవిందర్ రెడ్డి, వాస కరుణాకర్, సతీష్ వంకల్ప ఫౌండేషన్ సభ్యులు, ఉన్నారు.




## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ నేత ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని బుధవారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కృషి వల్ల మంచి ఫలితాలు సాధించారని అభినందించారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన అందరూ కలసి సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని దిశ నిర్దేశం చేశారు అన్నారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు కీత ధనమూర్తి, సారెడ్డి భాస్కర్ రెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉస్తేల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేయాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని,అందుకు తన వంతుప్రయత్నం చేస్తామని ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.జిల్లా సాధన సమితి ఆద్వర్యంలో బుదవారం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఏర్పాటు విషయమై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రజల ఆకాంక్షలు తెలుసునని,ప్రస్తుత జిల్లాల పునర్విభజనలో ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తునన్నారు. జిల్లా సాధన సమితి నేతలు జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని నాటి నుండి ఇప్పటి వరకు చేస్తున్నారని మీ కోరిక నెరవేరేలాని అందరం కోరుకుంటున్నామన్నారు. ఏ మాత్రం అవకాశం వున్న జిల్లా ఏర్పాటు ఉద్దేశ్యాన్ని వదిలివేసేది లేదని తెలిపారు.కమిటీ ముందు మన జిల్లా ఏర్పాటు వాదనను వినిపించాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు.అదేవిధంగా మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆద్వర్యంలో బుదవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటీకి వినతి పత్రం అందజేశారు.జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ప్రజల ఆకాంక్షలు ప్రభుత్వం దృష్టికితీసుకవెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నేతలు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవి, బిసి జేపీసీ కోకన్వీనర్ దాశరాజు జయరాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదొద్దిన్, ఏండి అస్లాం,రంగా శ్రీనివాస్, బొంగారాల మట్టయ్య, యాదగిరి, బెజ్జం సాయి,సిద్దు నాయక్, నాగేష్, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

